# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!




## కాంగ్రెస్ వస్తే రైతుల ఆత్మహత్యలే..

గతంలో కాంగ్రెస్ పార్టీ ఏనాడూ రైతుల గురించి పట్టించుకోలేదు. తీరా ఇప్పుడు సైతం రైతులను ముంచేలా, రైతుల్ని వ్యవసాయానికి దూరం చేసేలా మూడు గంటల విద్యుత్ ఇస్తామని ప్రకటిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఇస్తున్న 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌తో నేడు రైతులు సంతోషంగా ఉన్నారు. పుష్కలంగా పంటలు పండించుకుంటూ ఆర్థికంగా లాభాలు పొందుతున్నాను. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు తప్పవు. రైతు ఆత్మహత్యలూ ఆగవు.

**- పురిబాయి, రైతు, క్యాంపుతండా**







# భస్మాసుర 'హస్తం'



- వ్యవసాయాన్ని ఆగం జేసేందుకు కాంగ్రెస్ కుట్ర
- రైతులు బాగుపడడాన్ని ఓర్చుకోలేక పోతున్న హస్తం పార్టీ
- అందుకే రేవంత్ 'మూడు గంటల కరెంట్' పాట
- 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలని కల్లబొల్లి మాటలు
- ధరణి ఎత్తేస్తే మళ్లీ భూ పంచాయితీలు మొదలు
- కాంగ్రెస్‌పై రైతాంగం కన్నెర్ర.. ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిక
- రైతు నేస్తం కేసీఆర్‌కే మా మద్దతు అని ప్రకటన

**వ్యవసాయానికి** మూడు గంటల కరెంటు, బోర్లల్లో 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటున్న కాంగ్రెసోళ్లపై అన్నదాతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన ఘటనలు యాది మరువలేదని, పాముకాట్లు, కరెంటు షాక్‌లతో చనిపోయిన రైతుల ముఖాలు ఇంకా గుర్తున్నాయని చెబుతున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో, సీఎం కేసీఆర్ నేతృత్వంలో వ్యవసాయానికి నాణ్యమైన 24గంటల కరెంటు ఉచితంగా ఇవ్వడంతోనే మా ముఖాల్లో వెలుగులు వచ్చాయని, సంతోషంగా జీవిస్తున్నామని రైతులు పేర్కొంటున్నారు. మీరొద్దు.. మీ కరెంటు వద్దురా బాబోయ్ అంటుంటే.. మళ్లీ వచ్చి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని బట్టేబాజ్ మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఉన్న మోటర్లు పీకేసి.. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని కాంగ్రెసోళ్లు ఇస్తున్న ఉచిత సలహాపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. అధికారంలో లేనప్పుడే రైతులపై అక్కసు వెళ్లగక్కుతున్న ఈ కాంగ్రెసోళ్లకు పగ్గాలు ఇచ్చేది లేదని తేల్చి చెబుతున్నారు. మమ్మల్ని కాపాడింది.. మా మేలు కోరిందీ కేసీఆరే.. ఆయనకే మా మద్దతు ఉంటుందని స్పష్టంచేస్తున్నారు.






## మూడు గంటల కరెంట్‌తో పంటలు కష్టమే

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు ఇస్తామని ప్రకటించడం ఆందోళన కల్గిస్తుంది. మూడు గంటల కరెంట్‌తో నారుమడి కూడా పండదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు కుటుంబాల్లో సంతోషం కరువైతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24గంటల ఉచిత కరెంట్‌తో పుష్కలంగా పంటలు పండించుకుంటూ ఆనందంగా ఉన్నాం. మళ్లీ చీకటి రోజులను కోరుకోవడం లేదు.

**- లక్ష్మణ్, రైతు, జక్కల్‌దాని తండా**

## ఎవుసం బందు చేసుకోవాలె..

రైతును రాజుగా చేయాలనే గొప్ప సంకల్పంతో సీఎం కేసీఆర్ 24గంటల కరెంట్ ఇస్తున్నడు. దీంతో పంటలను బాగా పండించుకుంటూ ఊర్లోనే ఉంటున్నాను. కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంట్ ఇస్తామంటూ ప్రకటించడం సిగ్గుచేటు. వారు అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంట్‌తో వ్యవసాయం చేయలేక మళ్లీ పట్నం బాట పట్టాల్సి వస్తుంది. రైతులు పూర్తిగా వ్యవసాయం బందు చేసుకునే ప్రమాదం ఉన్నది.

**- బాపురెడ్డి, రైతు, బోర్లం క్యాంపు**





## రేవంత్‌రెడ్డికి రైతు కష్టాలు తెలియవు

రైతు కష్టాలు రైతు బిడ్డలకు తెలుసు. ఈ రేవంత్‌రెడ్డికి ఏం తెలుసు. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలంటూ రైతు కుటుంబాలను ఆగం చేసేలా కుట్రలు పన్నుతున్నాడు. ఆయన కుట్రలు రైతులు అర్థం చేసుకోవాలె. కాంగ్రెస్ వస్తే రైతులకు మళ్లీ చీకటి రోజులు వస్తాయి. చీకట్లను తొలగించి వెలుగులు నింపిన కేసీఆర్ ఉంటేనే రైతులకు మేలు జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు.

**- బాబూసింగ్, రైతు, కృష్ణానగర్‌తండా**

## మూడు గంటలెట్ల సరిపోతది..

కాంగ్రెస్ అంటున్నట్లుగా మూడు గంటల కరెంటు ఇస్తే ఎట్ల సరి పోతది. మూడు గంటల కరెంటుతో చివరి మడికి నీరం దదు.10హెచ్‌పీ మోటర్లను రైతులు పెట్టుకోవాలని అంటు న్నారు. దీంతో అదనపు భారం పడుతది. ఇప్పుడు కరెంటుతో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత ఎంత భూమి ఉంటే అంత భూమిలో పంట తీస్తున్నాం.

**- కొండ హన్మాండ్లు, రైతు, నస్రుల్లాబాద్.**



## మూడు గంటల కరెంటు మాకొద్దు..



గాంధారి, నవంబర్ 24 : వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోదు. ఎవుసం తెలియనోడే అట్ల మాట్లాడతడు. సీఎం కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంటు వ్యవసాయానికి ఎలాంటి ఇబ్బందుల్లేవు. కాంగ్రెస్ పాలనలో ఎవుసం చేయాలంటే ఏడ్పు వచ్చేది. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవుసం ఉత్సాహంగా చేస్తున్నాం. సాగు చేయడం సులభమైంది. గతంలో రాత్రి కరెంటుకు ప్రాణాలు పోయేవి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, బోరుబావులపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు అరిగోస పడాల్సి వస్తది.

**- కొర్వల అంజయ్య, గౌరారం, గాంధారి**

## కాంగ్రెసోళ్లకు రైతుల కష్టాలు ఏం తెలుసు..



వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ సరిపోతుందంటున్న కాంగ్రెసోళ్లకు రైతుల కష్టాలు ఏం తెలుసు. మూడు గంటల కరెంట్‌తో రైతులు పంటలెట్ల పండిస్తారు. 24గంటలు కరెంట్ ఇస్తున్న కేసీఆర్ పాలన ఎక్కడ, మూడు గంటల కరెంట్ ఇస్తానంటున్న కాంగ్రెస్ ఎక్కడ. మూడు గంటల కరెంట్‌తో పారిన గుంటనే, మళ్లీ పారుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయం చేయాలంటే ఇబ్బందే. ఆ 10హెచ్‌పీ మోటర్లు మేం కొనలేం.. ఆ భారమూ మాకొద్దు. ఇప్పుడున్న 24 గంటల కరెంటే కావాలి.. కేసీఆరే మళ్లీ రావాలి.

**-ఏక్‌నాథ్, జెమిని తండా, గాంధారి మండలం**

## 10హెచ్‌పీ మోటరు కాంగ్రెసోళ్లు ఇస్తరా?

కాంగ్రెసోళ్ల పాలనలో కరెంటు సరిగా లేక ఇబ్బంది పడ్డాం. పంటలు సరిగ్గా పండక నష్టాలపాలైనం. ఇప్పుడు మళ్లీ వచ్చి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని అంటున్నారు. మూడు గంటల కరెంటుతో పంటలు పండవు. ఇంక 10హెచ్‌పీ మోటరు పెట్టాలని చెబుతుండ్రు. మరి ఆ మోటర్లు కాంగ్రెసోళ్లు కొనిస్తరా. అంత భారీ మోటరు కొనుడు మాతోని కాదు. అవి పెడితే మోటర్లు కాలిపోతాయంట. కాంగ్రెసోళ్లకు ఏం తెలియకుండానే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుండ్రు. అలాంటోళ్ల మాటలు నమ్మి మళ్లీ మా బతుకులను ఆగం చేసుకోం.

**-సంజీవ్, రైతు, రాంలక్ష్మణ్‌పల్లి, గాంధారి**



## సీఎం కేసీఆర్‌తోనే కరెంటు బాధలు తీరాయి..

సీఎం కేసీఆర్ వచ్చినంకనే వ్యవసాయానికి కరెంటు బాధలు తీరాయి. కాంగ్రెసోళ్ల పాలనలో కరెంటు కష్టాలతో వ్యవసాయాన్ని వదిలేసి వలస పోయాం. రాత్రుళ్లు కరెంటు ఇస్తే పొలాల దగ్గరే ఉండి నీళ్లు పారిచ్చేవాళ్లం. అది కూడా గంటనో, రెండు గంటలో ఇచ్చేవాళ్లు. సీఎం కేసీఆర్ పాలనలో 24 గంటలు మంచి కరెంటు ఇస్తున్నడు. రెండు పంటలు పుష్కలంగా పండిస్తున్నాం. సంతోషంగా బతుకుతున్నాం. కాంగ్రెస్ పార్టీలోల్లు వచ్చి మూడు గంటల కరెంటు సాలు.. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాల్నని మాకు కొత్తగా చెబుతుండ్రు. కాంగ్రెస్ వద్దు..వాళ్ల కరెంటు వద్దు. కేసీఆరే ఉండాలి. ఆయనకే మా మద్దతు.

**- గణేశ్, డప్పు తండా, గాంధారి**





## మళ్లీ పాత రోజుల్ని తెచ్చే కుట్ర

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రకటనలు రైతులను ఆగం చేసేలా ఉన్నాయి. రైతుకు అండగా ఉండాల్సిన పార్టీ రైతులకు నష్టం తెచ్చేలా 3గంటల కరెంట్ చాలంటూ ప్రకటించడం కుట్రలో భాగమే. వారు అధికారంలోకి వస్తే మళ్లీ పాత రోజులు వచ్చేలా ఉన్నాయి. నీళ్ల కోసం బోరుబావుల వద్ద పడిగాపులు పడే పరిస్థితి వస్తుంది. రైతులు కరెంట్ షాక్‌తో మరణించే ప్రమాదం ఉన్నది. కాంగ్రెస్ వస్తే రైతులకు కష్టాలె.

**-దుర్గాప్రసాద్, రైతు, బోర్లం క్యాంపుతండా**



## కేసీఆర్ వచ్చినంక కరెంటు కష్టాలు తీరాయి..

సీఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయానికి 24గంటలపాటు కరెంటు ఇచ్చి మా బాధలు తీర్చిండు. గతంలో మాదిరిగా రాత్రిపూట బోర్లు స్టార్ట్ చేయడానికి పొలాలకు పోవాల్సిన బాధ తప్పింది. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయానికి కరెంట్ ఎప్పుడు వస్తుండెనో తెలిసేది కాదు. పంటలు ఎండిపోయి, బోరు మోటర్లు కాలిపోయేవి. కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రైతులకు కరెంట్ బాధలు వస్తాయి.

**- బుర్రి సంజీవులు, గాంధారి**

## కాంగ్రెసోళ్లకు దసాస్పర్ మోటర్ అంటే ఏందో తెలుసా?

కాంగ్రెసోళ్లకు అసలు దసాస్పర్ మోటర్ అంటే తెలుసా అసలు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సరిపోదు. గతంలో కాంగ్రెస్ పరిపాలన చేసినపుడు కరెంటు కష్టాలు ఉండె. ఇచ్చిన కరెంటు రాత్రింబవళ్లు ఎప్పుడు అస్తుండెనో, ఎప్పుడు పోతుం డెనో పరేషాన్ ఉంటుండే. కాంగ్రెస్ మళ్లచ్చి కరెంటు సంగతి చెపుతున్నరా. మిమ్మల్ని ఇప్పటికే బంగాళాఖాతంల పారేసినం. ఇంకా దసాస్పర్ మోటర్ పెడితే గంటకు ఎకరం పారుతది అంటుండు. తెలివితక్కువ రేవంత్ రెడ్డి.. రైతులు నీ మాటలు నమ్మితే మంచి బతుకులు నాశనం చేసుకునుడె.

**-సుధాకర్ రెడ్డి, రైతు, హన్మాజీపేట్**

